

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## జిల్లా మహానాడు ఏర్పాట్ల పరిశీలన



**నెల్లూరు రూరల్, మే 21, ప్రభాతవార్త** 23న తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు మహానాడు కార్యక్రమాన్ని నెల్లూరు విపిఆర్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహిస్తున్న నేపథ్యంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి , ముఖ్య నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు ఏర్పాట్లపై సుధీర్ఘంగా చర్చించారు. కన్వెన్షన్ సెంటర్ ప్రాంగణాన్ని పరిశీలించి ఏర్పాటు చేయాల్సిన వసతులపై సమీక్షించారు. సదుపాయాలపై పటిష్ట చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. అలాగే జిల్లా మహానాడులో తీర్మానించాల్సిన అంశాలపై వారు చర్చించారు.

## బుచ్చిలో శోభాయాత్రకు ఎమ్మెల్యేని ఆహ్వానించిన నేతలు



**బుచ్చి మే 21 ప్రభాతవార్త** హనుమజ్జయంతి పురస్కరించుకొని బుచ్చి రెడ్డి పాళెంలో 22 వ తేది జరిగే శోభాయాత్రకు రావాలని నాయకులు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని ఆహ్వానించారు. 22 వ తేది సాయింత్రం 5 గంటలకు డివిఎన్ఆర్ హైస్కూల్ వద్ద నుండి శోభాయాత్ర ప్రారంభం అవుతుందని నాయకులు తెలిపారు. శోభాయాత్రకు రావాలని వారు ఎమ్మెల్యేని ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా, నగర అద్యక్షులు గుత్తా శ్రీనివాసులు,ఎం.వి శేషయ్య, మోర్ల మురళీ, శోభాయాత్ర నిర్వాహకులు కృష్ణయ్య,వెంకటేశ్వర్లు, విజయకృష్ణా,జొన్నవాడ సేవా సమితి సభ్యులు తిరువాయి పాటి నందకుమార్,దర్శి బాలు, రేబాల శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## భూగర్భ పనులలో అత్యంత జాగ్రత్తలు వహించండి

**- కమిషనర్ వై.ఓ నందన్**



**నెల్లూరు కార్పొరేషన్,మే 21 ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని పొదలకూరు రోడ్డు వెంబడి నూతనంగా చేపడు తున్న భూగర్భ గ్యాస్ పైపులైను పనులలో అత్యంత జాగ్రత్తలు వహించాలని ఏ.జీ.పీ సిటీ గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులకు కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో కంపెనీ ప్రతినిధులు బుధవారం కమిషనర్ ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పైపులైను ఏర్పాటు పనులను రోజూవారీగా ఇంజనీరింగ్ విభాగానికి ముందస్తుగా తెలియజేయాలని సూచించారు. నిర్దేశించిన మేరకు మాత్రమే పైపులైను నిర్మాణ పనులను చేపట్టాలని, భూగర్భ డ్రైను, కార్పొరేషన్ తాగునీటి పైపులైన్లకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు వహించాలని కమిషనర్ ఆదేశించారు. కమిషనర్ ను కలిసిన వారిలో కంపెనీ ప్రాజెక్ట్ మేనేజర్ కళ్యాణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## సీజన్ పంటల సాగు పూర్తి చెయండి...

**- సమన్వయంతో ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగు**

**- వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు**




**నెల్లూరు కలెక్టరేట్, మే 21, ప్రభాతవార్త** వ్యవసాయ అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేసి ఖరీఫ్ 2025 సీజన్ పంటల సాగును పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చం నాయుడు ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం విజయవాడ నుండి రాష్ట్రంలో అన్ని జిల్లాల వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన ఖరీఫ్ 2025 పై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఖరీఫ్ సీజన్ పంటల సాగు పూర్తి చేయాలన్నారు. నీటి లభ్యతనుబట్టి పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలన్న ఆయన వారి అవసరాలకు అనుగుణంగా విత్తనాలు ఎరువులు అందజేయాలన్నారు. ఆరుదడి పంటల సాగును ప్రోత్సహించాలని చిరుధాన్యాల సాగు చేపట్టేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. భూసార పరీక్షలు పూర్తి చేయాలన్న ఆయన ఆ ఫలితాలు రైతులకు తెలియజేయడంతో పాటు భూసార పరీక్షలు కనుగొనగా పంటల సాగు చేసేలా చూడాలన్నారు. కలెక్టరేట్ లోని ఎస్సార్ శంకరన్ హాల్లో జరిగిన ఈ వీడియో కాన్ఫరెన్స్లో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ సత్యవాణి, ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసులు, హార్టికల్చర్ ఏడి సుబ్బారెడ్డి, మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ శాంతి, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, మే 21 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమత్ జయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో సుప్రభాతం, పంచామృత స్తపన, సహస్ర నామార్చన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ సందర్భంగా స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా హైదరాబాద్‌కు చెందిన కలిచేటి శివకుమార్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకిషోర్ స్వామి, ఫణీంద్రస్వామి , భక్తులు ఉన్నారు.

## కార్పొరేటర్ నుంచి మంత్రి స్థాయికి నిన్ను పెంచితే తడి గుడ్డతో గొంతు కోశావు

**- డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్**

**- కరోనా సమయంలో పేద ప్రజల రక్తం తాగిన మంగళం శ్రీను**

**- బర్రెల సంతకాడ కోటి రూపాయల దండుకున్న నువ్వా మాట్లాడేది**

**- యాదవ కులంలో నువ్వు ఎలా పుట్టావు**


**- 15 ఏళ్లు నీకు సేవ చేసిన ఓ దళిత బిడ్డకు ఉద్యోగం అడిగితే ఏడు లక్షలకు అమ్ముకోలేదా**

**- అధికారం అడ్డం పెట్టుకుని కోట్లు దోచుకుని దుబాయ్‌లో వ్యాపారం చేసుకునే నువ్వా నీతులు చెప్పేది**

**- వీపీఆర్ వల్లే తమకు అనుమతులు వచ్చాయని వెంకటగిరి రాజాలు స్వయంగా ప్రకటన చేశారు**

**- జగన్ అరెస్టు అయితే మనమే ముఖ్యమంత్రి అంటూ చెప్పుకు తిరుగుతున్న వాడివి**


**- మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమైన డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్**



**నెల్లూరు, మే 21, ప్రభాతవార్త-వైద్యం** మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత అనిల్ కుమార్ యాదవ్‌పై నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నెల్లూరు నగరంలోని రూప్‌కుమార్ యాదవ్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఇటీవల జరుగుతున్న పలు రాజకీయ అంశాలకు సంబంధించి పలు సంచలనాత్మకమైన అంశాలను వెల్లడించారు. అనిల్ కుమార్ యాదవ్‌ను మంగళం శ్రీనుతో పోల్చారు. నెల్లూరులో అల్లాటప్పలుగా లట్టాలు కొట్టుకునే అనిల్ కుమార్ యాదవ్‌ను కార్పొరేటర్ స్థాయి నుంచి మంత్రి స్థాయికి తీసుకుని వస్తే భుజాలు మోసిన వారి గొంతు కోశారని విమర్శించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ అనిల్ కుమార్ యాదవ్ ఇటీవల రెండు మీడియా సమావేశాలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వం గురించి చంద్రబాబు, లోకేష్, పవన్ గురించి దూకుడుగా మాట్లాడతాడు అనుకున్నాం. కానీ అవి ఏమి లేవు నేను అనిల్ కలిసి ఎన్నో సంవత్సరాలు రాజకీయాలు చేశాం. తప్పని పరిస్థితుల్లో కొన్ని నిజాలు బయట పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎంపీ వేమిరెడ్డి సమాధానం చెప్పాలని మంగళం శ్రీను ఇటీవల మాట్లాడుతున్నాడు. రాజకీయాల్లో విలువలకు వలువలు ఊడదీసిన మంగళం శ్రీను నీతులు చెడుతుంటే హాస్యాస్పదంగా ఉంది. కరోనా సమయంలో ఎంతో మందికి ఉచితంగా వైద్యం అందించిన వేమిరెడ్డి గురించి అనిల్ మాట్లాడటం హాస్యాస్పదం అని అన్నారు. 15 సంవత్సరాలు కాళ్ళు వత్తి సేవ చేసి దళిత బిడ్డకు సబ్ స్టేషన్‌లో ఉద్యోగం అడిగితే ఆ పోస్ట్‌ను 7లక్షలకు అనిల్ కుమార్ అమ్ముకున్నాడు. ఎంతో మంది దళితులకు వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా విద్యను అందిస్తున్న వేమిరెడ్డి అనిల్‌కు సమాధానం చెప్పాలా.. మా యాదవ కులంలో చెడబుట్టిన వ్యక్తి అనిల్ అని అన్నారు. మేము గౌరవంగా పూజించే బర్రెలు సంత దగ్గర కోటి రూపాయలు తీసుకున్న అనిల్, పేదలకు ఉచితంగా ట్రై సైకిల్స్ పంపిణీ చేస్తున్న వేమిరెడ్డి సమాధానం చెప్పాలా. తడి గుడ్డతో గొంతులు కోసి అధికారంలో ఉన్నప్పుడు కోట్ల రూపాయలు సంపాదించి చెన్నై పారిపోయిన అనిల్, పేదలకు ఆపన్న హస్తం అందిస్తున్న వేమిరెడ్డి సమాధానం చెప్పాలా... అధికారం అడ్డం పెట్టుకుని కోట్లు దోచుకుని దుబాయ్‌లో వ్యాపారం చేసుకునే నువ్వు కావలి సబ్ జైలులో ఉన్న సాక్షి విలేకరిని ఒక్క సారాన్నా పలకరించావా, ఇక్కడ తరమేస్తే పల్నాడు వెళ్ళావు, ఎన్నికల్లో ఓటమి తర్వాత నిన్ను నమ్ముకున్న వారిని వదిలేసి చెన్నైలో విలాసంగా బతుకుతున్నావు, నెల్లూరులో అల్లాటప్పాగా తిరుగుతున్న నిన్ను కార్పొరేట్ నుండి ఎమ్మెల్యే, మంత్రి గా చేసిన వారిని తడిగుడ్డతో గొంతు కోశావు. గతంలో ఓ ఇంటర్వ్యూ సందర్భంగా అయ్యప్ప మాల వేసి నేను అక్రమంగా సంపాదించి ఉంటే అయ్యప్ప అని అన్న దేవుడే నీకు చూపించాడు. నేను అనవసరంగా బెట్టింగ్ పాపం మోస్తున్న అని అనిల్ మాట్లాడుతూ ఉన్నాడు, 2014లో ఎలక్షన్ సమయంలో ఓ క్రికెట్ బుకి అనిల్‌కు రూ.5లక్షలు డొనేషన్ ఇచ్చాడు. 2017లో జిల్లాకు ఎస్పీగా వచ్చిన పీహెచ్‌డీ రామకృష్ణ క్రికెట్ బెట్టింగ్‌పై ఉక్కుపాదం మోపి క్రికెట్ బుకీని అరెస్టు చేస్తే అనిల్‌కు రూ.5లక్షలు ఇచ్చాను అని ఆ క్రికెట్ బుకీ చెప్తే పోలీసు స్టేషన్ రికార్డులో ఉంటుంది, బెట్టింగ్ కేసులో పోలీసులు నన్ను నంద్యాలలో అరెస్టు చేస్తే చేయని పాపానికి శాసనసభ్యులు అనిల్‌ను కాపాడేందుకు నేను ఆ పాపాన్ని నా నెత్తిన వేసుకున్న, మంచి జరిగితే నేను చేశా చెడు జరిగితే కాకర్యకర్తలపై వేసుకుని అనిల్‌ను కాపాడం. నెల్లూరు జిల్లాలో దొరికే నాణ్యమైన క్వార్ట్జ్ సోలార్ పరికరాల్లో, సెమీ కండక్టర్లకు ఉపయోగిస్తారు. గతంలో 2023-2024లో జరిగిన అరాచకాలు గురించి ఎవరిని అడిగినా చెప్తారు. చెట్లు, అడవులు, అన్ని ప్రాంతాల్లో ఈ ఖనిజాన్ని విచ్చలవిడిగా లోడి వ్యాపారాన్ని నాశనం చేశారు. హెచ్‌పీక్యూ హై ప్యూరిటీ క్వార్ట్జ్ సాండ్ అనేది ప్రాసెస్ చేసే చైనా, జపాన్, అమెరికా లాంటి దేశాలు అతి తక్కువ ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో వందల కోట్ల రూపాయలు వ్యయం అయ్యే ఇలాంటి కంపెనీ భారతదేశంలో పెట్టాలని వేమిరెడ్డి ఈ వ్యాపారంలోకి రావడానికి కారణం నేనే. నేనే దీనిలో దింపాను. నా కోసం కష్టపడిన వారిని నేను గొంతు కోయను, వారికి మంచి చేసేందుకే వేమిరెడ్డి ఇందులోకి వచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మేలు జరిగేలా వందల కోట్ల రూపాయలు వ్యయప్రయాసలకు ఓర్చి వేమిరెడ్డి పరిశ్రమను స్థాపించాలని చూస్తుంటే అనిల్‌కు చెప్పాలా. నీకు తాడు బొంగరం లేదు, నీకు నియోజకవర్గం లేదు, సైదాపురంతో నీకు ఏమి సంబంధం. పీని క్వార్జ్ ఒక్కటే ఎక్స్‌ఫోర్ట్ చేస్తున్నారు అని అనిల్ అంటున్నాడు. ఫిని ఒక్కటే కాదు చాలా కంపెనీలు ఎక్స్‌ఫోర్ట్ చేస్తున్నాయి. ఫిని క్వార్జ్ ఒక్కటే ఎక్స్ ఫోర్ట్ చేస్తుంది. అని నిరూపిస్తే గుండు కొట్టించుకుని, జిల్లా ప్రజలకు క్షమాపణలు చెప్పి రాజకీయాలు నుండి శాశ్వతంగా తప్పుకుంటా. లీజు ముగిసిన మైన్‌లులో మైనింగ్ చేస్తున్నారు అని చెప్పే అనిల్‌కు వాటికి లీజులు ఉన్నాయా లేవా అనిల్‌కు తెలుసా, అక్రమ మైనింగ్ అని ప్రభుత్వ అధికారులు చెప్పాలి. అక్కడ స్థానిక ప్రతిపక్ష నాయకులు అడ్డుకోవాలి కానీ అనిల్ ఎవరు అడగడానికి, తమ మైనింగ్ కంపెనీకి అన్నీ అనుమతులు ఇచ్చింది. వీపీఆర్ సహకారంతోనేనని వెంకటగిరి రాజా కంపెనీలు స్వయంగా ఓ ప్రకటన విడుదల చేశారు. నెల్లూరు నగరంలో వైసీపీ కార్యకర్త బాలకృష్ణ అనే వ్యక్తి ఇల్లు అనుకొని పరిస్థితులో కూలగొడితే ఇప్పటికి ఆ కార్యకర్తను ఒక్క సారి పలకరించావ అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు దార్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల మస్టర్ హాజరును ప్రతిరోజూ పర్యవేక్షించండి

### కమిషనర్ వై.ఓ. నందన్



**నెల్లూరు కార్పొరేషన్,మే 21 ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో ప్రతిరోజు జరిగే పారిశుధ్య నిర్వహణ పనులకు హాజరయ్యే కార్మికుల మస్టర్ హాజరును క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని కమిషనర్ వై.ఓ నందన్ సచివాలయ వార్డు శానిటేషన్ కార్యదర్శులను ఆదేశించారు. పబ్లిక్ హెల్త్ విభాగం, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు విధుల హాజరును సంభంధిత శానిటేషన్ అధికారులు, వార్డు సచివాలయం శానిటేషన్ కార్యదర్శి, మేస్త్రీలు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. కార్మికుల మస్టర్ హాజరును పబ్లిక్ హెల్త్ విభాగం అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేసి పరిశీలించాలని,

**విధుల్లో నిర్లక్ష్యంపట్ల చర్యలు** విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహారించే సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహారించిన వారికి నోటీసులు జారీ చేసి, విధుల నుంచి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు.పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పి. నారాయణ సూచనల మేరకు సచివాలయం పరిధిలో వారంలో కనీసం ఐదు రోజులు తప్పనిసరిగా ఫాగింగ్ ప్రక్రియను, దోమల నివారణ పిచికారి మందులను స్ప్రేయింగ్ చేయించాలని ఆదేశించారు. దోమల నివారణ కోసం చేపడుతున్న ఫాగింగ్ ప్రక్రియలో శానిటేషన్ మేస్త్రీలు విధుల్లో బాధ్యతగా వ్యవహరించాలని, విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సచివాలయం పరిధిలోని ఫాగింగ్ మిషన్ మరమ్మతులకు గురైతే సమీప సచివాలయం నుంచి మిషన్ను తీసుకుని, సమయానుకూలంగా వినియోగించుకుంటూ క్రమం తప్పకుండా అన్ని డివిజన్లలో ఫాగింగ్ ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. డ్రైను కాలువల పూడికతీత పనులతో పాటు పూర్తిస్థాయిలో సిల్ట్ తొలగించేందుకు నగరం మొత్తం చిన్న కాలువలు, పెద్ద కాలువలు మొత్తం డీసిల్టేషన్ పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని తెలిపారు.

**ర్యాంపులు, మెట్లను తొలగించాలి** అవసరమైన డ్రైను కాలువల్లో గ్యాంగ్ వర్క్ చేపట్టి కాలువలను ఆక్రమిస్తూ నిర్మించిన ఆక్రమణలు, పిచ్చి మొక్కలు, ర్యాంపులు, మెట్లను తొలగించి వంద శాతం సిల్ట్ తొలగింపు పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. గత కొన్నేళ్ల నుంచి పేరుకుపోయిన సిల్ట్ ను మిషన్ల సహాయంతో తొలగించడంతో దోమల ఎదుగుదలకు అవకాశం లేకుండా పోయిందని, వాటి పూర్తి నిర్మూలనకు పూడికతీత పనులు ఉపయుక్తమవుతాయని కమిషనర్ తెలిపారు. రోడ్లపై నిరూపయోగంగా ఉన్న కేబుల్ వైర్లు, వ్యర్థాలు, భవన నిర్మాణ సామాగ్రి, వాడకంలో లేని వాహనాలను తొలగిం చేందుకు ప్రతిరోజూ చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించారు. ఈ సమావేశం లో వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్, మలేరియా విభాగం అధి కారి జిజియా బాయి, సూపరింటెండెంట్ సులోచన, శానిటేషన్ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, మేస్త్రీలు, సిబ్బంది పాల్గొన్నారు.



## సింహవాహనంపైన కామాక్షితాయి

**బుచ్చి మే 21 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలో కొలువైవున్న శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం అమ్మవారు సింహవాహనంపైన భక్తులకు దర్శనమిచ్చారు. శక్తి స్వరూపిణి అయిన అమ్మవారికి సింహవానం అత్యంత ప్రీతిపాత్రమైనది. అమ్మవారు సింహవాహనంపైన రాక్షసులను సంహరించింది.సింహవాహనం రౌద్రానికి ప్రతీక ఈ అలంకారంలో అమ్మవారు గ్రామోత్సవంలో పర్యటిస్తే గ్రామంలోని దుష్టశక్తులన్ని పారిపోతాయని పురాణాలు చెబుతున్నాయి. సింహవాహనంలో అమ్మవారిని అత్యంత సుందరంగా అలంకరించారు. గ్రామో త్సవంలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని పరవశించారు. తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్య క్రమానికి ఉభయకర్తలుగా కందికట్టు శివ కుమార్, కందికట్టు సుబ్బారావు,కందికట్టు వెంకటరమణయ్య, కందికట్టు కామేశ్వరరావు వ్యవహారించారు. ఉదయం తిరుచా ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఉభయక్తలుగా కీర్తి శేషులు శ్రీశైలం రామమూర్తి కుమారులు వ్యవహారించారు. కార్యక్రమాలను ఆలయ ఇఒ ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి, సేవా కమీటి చైర్మన్ తిరువూరు అశోక్‌రెడ్డి, కనపర్తి నాగేంద్ర,తిరువాయిపాటి నందకుమార్, ముంగర సుధాకర్, శ్రీశైల శశిశేఖర్‌శర్మ, పాలూరు చాముండేశ్వరీ, కొల్లపూడి శారద, పెన్నతూరు సుమలత, గంద్రకోట రమాదేవి, జొన్నలగడ్డ వరలక్ష్మీ, ఇమ్మడిశెట్టి సౌజన్యలక్ష్మీ పాల్గోన్నారు

❖ కామాక్షితాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం హంసవాహనోత్సవం అత్యంత వైభవంగా జరగనుంది.ఈకార్యక్రమానికి పెద్ద ఎత్తు భక్తులు వచ్చి అమ్మవారిని స్వామి వారిని దర్శించుకొని తీర్ద ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ ఇఒ ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి కోరారు.






# నెల్లూరులో జోరుగా వర్షం



ఫోటోలు : నంద మాల్యాద్రి

## హౌసింగ్ అధికారులు నిర్వాహకం పై డీఆర్ఓ కు వినతి పత్రం



**నెల్లూరు కలెక్టరేట్, మే 21, ప్రభాతవార్త** అక్రమాలను ప్రశ్నిస్తే మా అనుచరులపై భౌతిక దాడులకు అవినీతిపరులు కుట్ర చేస్తున్నారనీ బిజెపి నేత మిడతల రమేష్ నెల్లూరు డిఆర్ఓ ఉదయ భాస్కర్‌కు వినతిపత్రం ఇచ్చారు. నెల్లూరు జిల్లాలో అధికారులు అవినీతి వలన 6000 మంది బిసి, ఎస్సి, ఎస్టి లబ్ధిదారులుకు నష్టం జరిగిపోయింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు సౌకర్యవంతంగా గృహ నిర్మాణాల కోసం బీసీలకు 50,000 ఎస్సీలకు 50,000 ఎస్టీలకు 75000 అదనపు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. నెల్లూరు జిల్లాలో బీసీ ఎస్సీ ఎస్టీ లబ్ధిదారుల గృహాలు పూర్తికాకుండానే ఫైనల్ బిల్లులు చేశారు. ఆ గృహాలలో లబ్ధిదారులు నివసించేందుకు బస్సులు లేవు. కూటమి ప్రభుత్వం ఇస్తున్న అదనపు ఆర్థిక సాయం ఫైనల్ బిల్లులు అయిన కారణంగా వీరికి వర్తించడం లేదు. ఎ టువంటి అగ్రిమెంట్ విధానం లేని కారణంగా గృహ నిర్మాణాలలో అధికారులు లాభపడ్డారు లబ్ధిదారులు నష్టపోయారు. కేంద్ర ప్రభుత్వం హౌసింగ్ కార్పొరేషన్ వారిని ఎటువంటి మెటీరియల్ కొనుగోలు చేయవద్దని ఆదేశించింది. హౌసింగ్ వారు ఇనుప ద్వారాలు తలుపులు కిటికీలు శానిటేషన్ ఎలక్ట్రిషన్ లాంటివి కొనుగోలు చేశారు. అవి అమర్చకుండానే ఫైనల్ బిల్లులు చేసేసారు. ప్రత్యేకించి రాష్ట్ర ప్రజలు ఇనుప ద్వారాన్ని నిర్మించుకోవడం సెంటిమెంట్‌గా ఫీల్ 90 శాతం మంది లబ్ధిదారులు ఇష్టపడడం మెటీరియల్ లబ్ధిదారులకు చల్లకుండా గోడౌన్లలోనే తుప్పు పట్టి పోతుంది. లేబర్ ఏజెన్సీల ద్వారా గృహ నిర్మాణాలు లేబర్ కూలీలతో పాటు మెటీరియల్ ఖర్చులను కూడా లేబర్ అకౌంట్ కు అధికారులు జమ చేశారు. అక్కడే అవినీతికి బీజం పడింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులతో పాటు ఇతరుల గృహాలలో కూడా కనీస వసతులు లేకుండా ఫైనల్ బిల్లులు చేసి పేదల సొంత ఇంటి కల నెరవేరకుండా చేశారు. వందల కోట్లు దుర్వినియోగం జరిగింది. జరిగిన అక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అంతిమంగా లబ్ధిదారులకు న్యాయం చేయాలని బిజెపి డిమాండ్ చేస్తుందని రమేష్ తెలిపారు. ఇప్పటికైనా గృహాల నిర్మాణాలలో నాణ్యత జవాబు దారి తనం ఉండేందుకు అగ్రిమెంట్ విధానాన్ని అమలులోకి తీసుకురావాలని రమేష్ లబ్ధిదారుల గృహాలలో అడ్డగోలు అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని మేము మాట్లాడుతుంటే అవినీతిపరులు మా అనుచరులపై భౌతిక దాడికి కుట్రలుచేస్తున్నారు. చేసి అయినప్పటికీ లబ్ధిదారుల సౌకర్యార్థం పోరాటాన్ని ఉధృతం చేయనున్నామని రమేష్ తెలిపారు. సీతయ్య, రఘురామయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను అభినందించిన డీలర్స్ అసోసియేషన్ నేతలు



**కోవూరు, మే 21 ప్రభాతవార్త :** కోవూరు తహసీల్దార్ నిర్మలానందబాబాను బుధవారం కోవూరు మండల డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లికార్జునరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కలిసి స్వీట్లుతో అభినందించారు. జూన్ నెల నుంచి మరలా పాత పద్ధతి లోనే డీలర్స్ ద్వారా రేషన్ వ్యవస్థకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో ఆ సంతోషాన్ని తహసీల్దార్‌తో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు భాస్కర్, కృష్ణయ్య, శ్రీనివాసులు, కోటిలింగాలు, తదితరులు ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, మే 21 ప్రభాతవార్త :** కోవూ రులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వా మి దేవస్థానంలో హనుమత్ జయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో సుప్ర భాతం, పంచామృత స్నపన, సహస్ర నా మార్చన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ సందర్భంగా స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేప ట్టారు. ఈ సందర్భంగా పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా హైదరాబాద్‌కు చెందిన కలిచేటి శివకుమార్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకిషోర్ స్వా మి, ఫణీంద్రస్వామి , భక్తులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**వింజమూరు, మే21, ప్రభాతవార్త** వింజమూరు పట్టణంలోని లక్ష్మీ స్టీల్స్ అధినేత ఆర్యవైశ్య నాయకులు కొప్పర్తి రమణయ్య వెంకటలక్ష్మీ కుమారి దంపతుల కుమార్తె హరిత, శ్రీనివాసరావు పరిణ యం వింజమూరులోని ఎస్‌వి కళ్యాణ మండపం నందు బుధవారం ఉదయం జరిగింది. వివాహా నికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ విచ్చేసి నూతన వధూవరులైన శ్రీనివాసరావు హరిత లను అక్షిం తలు వేసి ఆశీర్వదిం చా రు. నిండు నూరేళ్ల అష్టైశ్వర్యాలు భోగ భాగ్యాలతో పిల్లాపాపలతో వర్ధిల్లాలని ఆశీ ర్వదించారు. ఈ కార్యక్రమంలో మా జీ పోలీసు హౌసింగ్ సొసైటీ చైర్మన్ మెట్టుకూ రు చిరంజీవిరెడ్డి, వింజమూరు మండల నాయకులు గొంగటి రఘునాథరెడ్డి, గువ్వల కృష్ణారెడ్డి, చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, గూడా నర్సా రెడ్డి, జూపల్లి రాజారావు, వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, గురజాల వెంకటరమణయ్య, చల్లా శ్రీనివాస్ యాదవ్, చేబ్రోలు వసంతరావు, గణపం సుదర్శన్‌రెడ్డి, ఇతర నాయకులు తదితరులు ఉన్నారు.

## వైసిపి పార్టీకి "అమరా" రాం రాం...
## ఏ పార్టీలోకి చేరేది గోప్యం



కావలి, మే21 ప్రభాతవార్త వైసిపి వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా వైసిపికి గుడ్‌బై చెప్పారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కొన్ని అనివార్య కారణాలవల్ల వైసిపిపార్టీని వీడుతున్నట్లు తెలిపారు. పార్టీ సభ్యత్వానికి, పార్టీ పదవులకు రాజీనామా చేసినట్లు తెలిపారు. వైపిపికి రాం రాం చెప్పిన అమరా ఏ పార్టీలోకి చేరుతానన్న విషయం రెండు మూడు రోజుల్లో చెబుతానని తెలిపారు. కాంగ్రెస్‌పార్టీలో 2004 సంవత్సరంలో అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, 2015లో ఆయన సతీమణి అమరా విజయలక్ష్మి మున్సిపల్ కౌన్సిలర్లుగా విజయం సాధించారు. ఇద్దరూ మంచి మెజార్టీ తీసుకువచ్చి ఔరా..! అనిపించారు. 5 సంవత్సరాల క్రితం వైసిపిపార్టీలో చేరారు. ఈ పార్టీలో అమరా సతీమణి విజయలక్ష్మి వైశ్యకార్పొరేషన్ డైరక్టర్‌గా కొన్నిరోజులపాటు పనిచేశారు. వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉంటూ అమరా పార్టీకి రాజీనామా చేశారు. టిడిపితో రాజకీయ ఆరంగ్రేటం చేసిన అమరా ఆ పార్టీకి స్వస్తిచెప్పి కాంగ్రెస్‌పార్టీలోకి చేరారు. కాంగ్రెస్‌పార్టీని వీడి వైసిపిలో చేరారు. ప్రస్తుతం వైపిపి పార్టీకి గుడ్‌బై చెప్పి ఏ పార్టీలో చేరుతారో అన్న చర్చకు తావిచ్చారు. ఇప్పటికి మూడు పార్టీలు మారిన అమరా మళ్లీ టిడిపిలోకి చేరుతారా... లేక జనసేన, బిజెపిపార్టీల వైపు మొగ్గుచూపుతారా.. అన్నది వేచిచూడాల్సిందే. సేవాతత్పరుడుగా, గుప్తదాతగా పేరుగడించిన అమరా కావలి మున్సిపాలిటి పరిధిలో ఏ వార్డులో కౌన్సిలర్‌గా పోటీచేసినా గెలుస్తారన్న ప్రచారం కూడా ఉంది. ప్రముఖ వస్త్రవ్యాపారిగా, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్రనేతగా ఆయన కొనసాగుతున్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్‌గాంధి వర్ధంతి



**కావలిరూరల్, మే21 ప్రభాతవార్త** భారత మాజీ ప్రధాని దివంగత నేత రాజీవ్‌గాంధి 34వ వర్ధంతి సందర్భంగా కావలి నియోజకవర్గ కాంగ్రెస పార్టీ ఇన్‌చార్జి పొదలకూరి కళ్యాణ్ ఆధ్వర్యంలో కావలి రామ్మూర్తిపేటలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాల యం నందు బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం కావలి ట్రంకురోడ్డులోని స్వర్గీయ రాజీవ్‌గాంధి విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఎల్.సురేష్‌బాబు, బిసిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాపురి శ్రీనివాసులుగౌడ్, జిల్లా కార్యదర్శి లాలం వెంకటేశ్వర్లు మాట్లాడారు. భారతదేశ ఆధునిక సాంకేతిక నవనిర్మాత, సాంకేతిక రంగంలో పెద్దఎత్తున విప్లవం తెచ్చిన మహానాయకులు యువకులకు స్ఫూర్తిప్రదాత భారతరత్న అవార్డు గ్రహీత భాతర మాజీ ప్రధానిక స్వర్గీయ రాజీవ్‌గాంధి అని తెలియచేశారు. ఆయన 40 సంవత్సరాల వయసులో భారత ప్రధానమంత్రి అయ్యి అనేక సంక్షేమపథకాలను అమలుచేయడం జరిగింద న్నారు. ప్రపంచపటంలో భారతదేశానికి కీర్తిప్రతిష్ఠలు, తగిన గుర్తింపు తెచ్చిన మహానేత స్వర్గీయ రాజీవ్‌గాంధి అని తెలియచేశారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయసాధనకు కృషిచేస్తామని తెలియచేశారు. కాంగ్రెస్‌పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు ఎ.మోహన్‌రావు, కావలి మండల అధ్యక్షులు ఉప్పాల తిరుపతిరావు, బోగోలు మండల అధ్యక్షులు కంచి వెంకటేశ్వర్లు, దగదర్తి మండల అధ్యక్షులు కాకాని చంద్రయ్య, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి పైడి రవీంద్రబాబు, ఎస్సీ సెల్ కార్యదర్శి బాలు, కావలి నియోజకవర్గ మైనార్టిసెల్ కన్వీనర్ షేక్.రియాజ్, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు తుమ్మా వాసు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జ్ఞానోదయం భవిష్యత్తుకు
## - గ్రంథాలయం నిరూప



**విడవలూరు, మే 21, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఉన్న గ్రంథాలయంలో విద్యార్థినీ విద్యా ర్థులకు వేసవి విజ్ఞాన శిబిరం లైబ్రేరియన్ నిరూప ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలపై అవగాహన కల్పిం చారు. తద్వారా జ్ఞానోదయం పొంది మంచి ఉన్న త స్థాయికి వెళ్లాలని ఆమె వివరించి తెలిపారు. అదేవిధంగా లయన్ సుబ్బారావు పేద ప్రజలకు ఎన్నోసార్లు రక్తదానం చేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు కథలు, చదువుట, డ్రాయింగ్ వాటిపై అవగాహన కల్పించారు. ఎన్జీవో శేఖర్, సురేంద్ర, పద్మావతి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రికార్డులు తనిఖీ చేసిన ఎంపీడీవో నగేష్ కుమారి



**విడవలూరు, మే 21, ప్రభాతవార్త:** మండలం గాదెలదిన్నె గ్రామ సచివాలయంలో ఎంపీడీవో నగేష్ కుమారి రికార్డు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలు సచివా లయం సిబ్బంది అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకొని ఉన్నత అధికారులకు తెలియపరచి పరిష్కారం కోసం పనిచేయాలని సూచించారు. ఇన్చార్జి కార్యదర్శి కృష్ణయ్య, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



**కొడవలూరు, మే 21, ప్రభాతవార్త :** మండల కేంద్రం గ్రంథాలయంలో దేశ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వేడుకలు లైబ్రేరియన్ రాజేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు ఉగ్రవాదులు ఎంతో ప్రమాదకరమైన వ్యక్తులని వారి యొక్క చర్యలను ఖండించాలని అవగాహన కల్పించారు. అనంతరం ఉపాధ్యాయులు వెంకయ్య మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న ప్రమాదకరమైన వ్యక్తులు ఎవరైనా ఉంటే వారిని గుర్తించి చట్టానికి అప్పజెప్పాలని ఆయన తెలియజేశారు. అంతకుముందు మాజీ ప్రధాని చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు.

## అమరజీవికి భారతరత్న పురస్కారాన్ని అందచేయాలి



**కావలిరూరల్, మే21 ప్రభాతవార్త** అలుపెరుగని సంఘసేవకుడు, ఆదర్శ గాంధేయవాది అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములుకు కేంద్రప్రభుత్వం భారతరత్న పురస్కారాన్ని అందచేసి గౌరవించాలని లోక్‌సత్తా నాయకులు ఎం.మాలకొండారెడ్డి తెలియచేశారు. ప్రజలు అమరజీవి ఆశయాలను ఆచరించి కొనసాగించాలని కోరారు. అమరజీవి పొట్టిశ్రీరాములు ఈ దేశస్వాతంత్ర్యంకోసం అలుపెరుగని పోరాటంచేసి జైలుజీవితం అనుభవించారని తెలియచేశారు. ఆయన జీవితాంతం సమాజంలో ఉండే రుగ్మతలపై పోరాడారన్నారు. ఆంధ్రులకోసం ప్రత్యేకరాష్ట్రం కావాలని 58 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి అశువులుబాశారన్నారు. అనంతరం కేంద్రప్రభుత్వం దిగివచ్చి భారతదేశంలో భాషాప్రయత్న రాష్ట్రాన్ని ఏర్పాటుచేయడానికి కృషిచేయడం జరిగిందని తెలియచేశారు. అమరజీవి త్యాగం ద్వారా మనకు సిద్ధించిన తెలుగును పాలనాభాషగా పటిష్ఠంగా అమలుచేసి ఆయన చేసిన త్యాగానికి మనందరం కూడా వారి సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి చైతన్యం తీసుకురావాలని కోరారు.

## ఎస్టీలందరూ ఆధార్‌కేంద్రాన్ని సద్వినియోగపర్చుకోవాలి



**కావలిరూరల్, మే21 ప్రభాతవార్త** కావలిరూరల్ మండలంలోని తుమ్మలపెంట సచివాలయంలో ఎస్టీ ఆధార్ స్పెషల్‌డ్రైవ్ కేంద్రాన్ని బుధవారం కావలి మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి చేవూరు శ్రీదేవి సందర్శించి పలు సూచనలు, సలహాలు తెలియచేయడం జరిగింది. ఎంపిడిఓ శ్రీదేవి మాట్లాడారు. ఎస్టీ ప్రజలం దరూ ఆధార్‌సెంటర్‌లో ఆధార్ కార్డులను తీయించుకుని ఆధార్ కేంద్రాలను వినియోగించుకోవాలని తెలియచేశారు. ఈ ఆధార్ సెంటర్‌లో అన్నగారిపాలెం, తుమ్మలపెంట, గ్రామపంచాయితీలలోని ఆరు ఎస్టీ హాబిటేషన్స్ నుంచి ఈ ఆధార్ కేంద్రంనకు తీసుకువచ్చి ఆధార్ చేయించే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని తెలియచేశారు. ఈ ఆధార్ కేంద్రంనుంచి సుమారుగా 60 మంది ఎస్టీలకు ఆధార్‌ను జనరేట్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి షేక్.అబ్దుల్‌సమద్, తుమ్మలపెంట మరియు అన్నగారిపాలెం పంచాయితీ కార్యదర్శులు, విఆర్ఓలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో క్రీడా సౌకర్యాలు ఏర్పాటుకు కృషి




**బిట్రగుంట మే 21 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో విశ్రాంత రైల్వే కార్మిక సంఘ నాయకులు పరిమి సీతారామయ్య తల్లి స్వర్గీయ కనకదుర్గంబ జ్ఞాపకార్థం విద్యార్థినీ విద్యార్థులకు క్రీడా ప్రాంగణంలో సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తో కలిసి బుధవారం క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. విద్యార్థిని విద్యార్థులలో క్రీడా ప్రతిభను ఇనుమడింప చేసేందుకు షటిల్ కోర్ట్, వాలీబాల్ కోర్ట్ తోపాటు క్రీడా సామాగ్రి తదితర సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దాత సీతారామయ్య కళాశాలను సందర్శించి సౌకర్యాల కల్పనకు ముందుకొచ్చినందుకు ఆయనను అభినందించారు..

## అన్నింటా కూటమి ప్రభుత్వం వైఫల్యం
## - వైసీపీ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు



**కోవూరు, మే 21 ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 11 నెలల కాలవ్య వధిలో అన్ని విభాగాల్లో వైఫల్యం చెందిందని , అసలు ఇచ్చిన హా మీలను నెరవేర్చడంలో ఈ ప్రభు త్వం పూర్తిగా విఫలమైందని వైసీ పీ లీగల్ సెల్ నేతలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కోవూరులోని పాటూరు రోడ్డులో ఉన్న వైసీపీ మండల కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ 11 నెలల పాటు వైసీపీ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడం తప్ప అభివృద్ధి కార్యక్రమాలు చోటు చేసుకోలేదన్నారు. ఈ విధంగా తప్పుడు కేసులు బనాయించడం, చెడు సాంప్రదాయాలకు దారి తీసేలా ఉందన్నారు. కేవలం వైసీపీ నేతలు , కార్యకర్తలే లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం, అక్రమ కేసులు బనాయించడం జరుగుతందని, ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు అలవికాని హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఐదు సంవత్సరాల్లో వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధిపై కావాలనే మోసాలు జరిగాయని, వెలికి తీసేలా చేయడం మంచి పద్ధతి కాదన్నారు. గత వైసీపీ పాలనలో 2.49 పైసలకు విద్యుత్ కొనుగోలు చేస్తే దానిపై గగ్గోలు పెట్టిన కూటమి ప్రభుత్వం నేతలు వారి ప్రభుత్వం అధికారంలోకి రాగానే యాక్సిస్ అనే ప్రైవేట్ సంస్థ దగ్గర 4.60 పైసలకు విద్యుత్ కొనుగోలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. తాము చేస్తే మంచిది కాదు.. అదే సాంప్రదాయాన్ని ఈ ప్రభుత్వం చేస్తే మంచిదని గొప్పలు చెప్పుకోవడం వారికే దక్కిందన్నారు. తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచము అని చెప్పిన ఈ కూటమి ప్రభుత్వం యడాపెడా విద్యుత్ చార్జీలు పెంచడం వలన పేద మధ్య తరగతుల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్ప టికైనా ప్రజలు ఈ ప్రభుత్వంలో జరుగుతున్న మోసాలను ఒక కంట గమనిస్తూనే ఉన్నారన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో 2 లక్షల 35 కోట్లు అప్పులు చేస్తే ఆంధ్రప్రదేశ్ శ్రీలంక లాగా అయిపోతుందని గగ్గోలు పెట్టిన ఈ కూటమి నేతలు తాము అధికారంలోకి వచ్చిన 11 నెలల కాల వ్యవధిలో 1.50 లక్షల కోట్లు అప్పులు చేయడం సమంజసమా అని ప్రశ్నించారు. 99 పైసలకే విశాఖ లాంటి వమా నగరంలో ప్రభుత్వ స్థలాలను వారి అనుమయలకే కట్టబెట్టడంలో ఆంతర్యం ఏమిటన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో 1.60 లక్షల మంది వాటంటీర్లు ఉంటే గత ప్రభుత్వం వారికి 5 వేలు చెల్లిస్తే తాము అధికారంలోకి రాగానే వారి 10 వేలు ఇస్తామని చెప్పి ఆ వ్యవస్థ రదునద చేయడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూ ర్తిగా వైఫల్యం చెందాయన్నారు. దళితులపై దాడులు జరుగుతున్నాయని, చివరకు తిరుపతి , సింహాచలం లాంటి దేవాలయాల్లో కూడా భక్తుల ప్రాణాలకు ఈ ప్రభుత్వం రక్షణ లేకుండా పోయిందన్నారు. సూపర్ సిక్స్ హామీలు ఎక్కడా అని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ తీరు మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెప్పే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, వైసీపీ లీగల్ సెల్ నేతలు శ్యామాచార్యులు, చెంచురెడ్డి, శ్రీనివాసులురెడ్డి, మల్లికార్జునరావు, రాజేష్‌కుమార్, బాలకృష్ణ, చంద్రశేఖర్, తదితరులు ఉన్నారు.

## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాల పంపిణీ



**ఉదయగిరి, మే21, ప్రభాతవార్త** గత నాలుగు నెలలుగా కష్టపడి ఈ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ముందుకు నడిపిస్తున్నందుకు ప్రెసిడెంట్ టీమ్‌కు ప్రత్యేక ధన్య వాదాలు. ఉదయగిరి జనసేన పార్టీ కార్యాలయంలో మంగళ వారం ఆ పార్టీ జిల్లా పర్యవేక్షకు లు అజయ కుమార్ ఆదేశాల మేరకు నియోజకవర్గ నాయకు లు భోగినేని కాశీరావు, కొట్టె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సురేంద్రరెడ్డి అధ్యక్షతన నియోజకవర్గంలోని జనసైనికులకు ప్రెసిడెంట్ టీమ్ సమక్షంలో క్రియాశీలక సభ్యత్వ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో 4వేల మందికి సభ్యత్వ నమోదు కిట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. సభ్యత్వాలు నమోదులో జిల్లాలో ఉదయగిరి నియోజకవర్గంలో మూడో స్థానంలో నిలిచిందన్నారు. క్రియాశీలక సభ్యత్వం ఉన్న వారికి రూ.5లక్షల భీమా, రూ.50వేలు ప్రమాద భీమా కల్పించడం జరుగుతుందన్నారు. గ్రామస్థాయి నుంచి జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్ నీతి నాజీయతీ కలిగిన నాయకుడు, నిస్వార్థంగా ప్రజల కోసం ఆయన చేస్తున్న కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకొని పార్టీను ముందుకు తీసుకెళ్లాలని, ఎలాంటి లాభాపేక్ష లేకుండా జనసేన పార్టీ గౌరవాన్ని ఇనుమడించేలా మన ప్రవర్తన ఉండాలని, జనసేన కార్యకర్త అంటే నీతి నిజాయితీ కలవారు అనేలా ప్రజలలో మన పార్టీ ప్రతిష్ఠను ముందుకు తీసుకెళ్లాలని ఆయన పేర్కొన్నారు. జనసేన పార్టీ నాయకులు బండారు సత్యనారాయణ, అలూరి రవీంద్ర, పెట్లు కిరణ్, నాయబ్ రసూల్,రవికుమార్, కే.శ్రీనివాసులు, రాఘవేంద్ర,రామ్మూర్తి, కృష్ణారావు,రమేష్, తిప్పినేని, ప్రవీణ్, అజయ్ శ్రీనివాస్, భాస్కర్, రమేష్, నేదురుపల్లి, మధుశెట్టిపల్లి, వెంకటేశ్వర్లు, సరిత, మాల్యాద్రి, పాల్గొన్నారు.

## ఉదయగిరి ప్రజలకు ముఖ్య గమనిక



**ఉదయగిరి, మే21, ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలోని 17 పంచాయతీల పరిధిలో ఇంటి పన్ను చెల్లించే యజమానులు తమ ఆధార్ కార్డులను సమర్పించాలని డిప్యూటీ ఎంపీడీఓ షేక్ కరిముల్లా తెలిపారు. 2025- 26 సంవత్సరానికి గాను స్వర్ణ పంచాయతీ వెబ్ సైట్లలో ఇంటి వివరాలు ఆన్‌లైన్‌లో మ్యాపింగ్ కోసం ఈ చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇంటి పన్ను రసీదుతో పాటు ఆధార్ కార్డులను ఆయా పంచాయతీ కార్యాలయా ల్లో అందజేయాలని ఆయన కోరారు.

## వైభవంగా ప్రారంభమైన హనుమ జయంతి ఉత్సవాలు



**బిట్రగుంట మే 21(ప్రభాతవార్త):** మండల కేంద్రమైన బోగోలు లో బుధవారం శ్రీ చెన్న కేశవ స్వామి శ్రీ వీరాం జనేయ స్వామి వారి దేవస్థానములో హనుమాన్ జయంతి ఉత్స వాలు వైభవంగా ప్రారంభ మైనాయి. అందులో భాగంగా మొదటిరోజుఆలయ అర్చకులు వేదగిరి నంసింహాచార్యులు ఆధ్వర్యంలో మొదటి రోజు శ్రీ ఆంజనేయ స్వామి వారికి, విశ్వక్సేన ఆరాధన పుణ్యాహ వచనం పంచామృత అభి షేకం నూతన వస్త్రలంకరణ సహస్ర నామలతో ఆకు పూజ మహా నైవేద్యము మంగళ హారతి అనంతరం తీర్థ ప్రసాద వినియోగం జరిగాయి. రెండు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాలు ఆలయ ట్రస్టీ బచ్చు కృష్ణకుమార్, సంధ్య దంపతులు నేత్రు త్వంలో సాయి సేవకుల సహకారంతో జరుపనున్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీకి నివాళులు



**వింజమూరు, మే 21, ప్రభాతవార్త** స్వర్గీయ భారత ప్రధాని రాజీవ్ గాం ధీ 34వ వర్ధంతి వేడుకలను వింజమూరులో ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మద్దూరు రాజగోపాల్‌రెడ్డి కన్వీనర్ జగదీ ష్‌రెడ్డి లు వింజమూరులో బుధవారం రా జీవ్ గాంధీ చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ఐక్యతను కాపాడాలన్న ఆయన సిద్ధాంతం నేడు అందరికి ఆదర్శప్రాయమైందన్నారు. మన దేశ ఇన్ఫర్మేషన్ అండ్‌టెక్నాలజీకి పితామహునిగా టెలీ కమ్యూనికేషన్ విప్లవంలో దేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లిన దార్శనికుడని అన్నారు. ఆయన భారతదేశ ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారు. గ్రామ స్వరాజ్యాన్ని పునాదులు వేసి స్థానిక సంస్థల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించి యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పించిన మహానాయకుడు అన్నారు. దేశానికి సాంకేతిక విద్యను పరిచయం చేసి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసి ఎన్నో సంస్కరణలను తీసుకువచ్చి నవభారత నిర్మాత రాజీవ్ గాంధీ అన్నారు.

## వైభవంగా హనుమత్ గాయత్రి హోమం



**కోవూరు, మే 21 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమత్ జయంతి ఉత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారికి విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, పంచగవ్యారాధన కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. కోదండరామ స్వామి దేవస్థాన ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో హనుమత్ గాయత్రి హోమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రదాన అర్చకులు నాగరాజాచార్యులు, నందకిషోర్ స్వామి, ఫణీంధ్ర స్వామి, భక్తులు ఉన్నారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా మనుబోలు తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## సచివాలయ ఉద్యోగులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



**కోవూరు, మే 21 ప్రభాతవార్త :** సచివాలయంలో పనిచేసే ఉద్యోగులు వారికి కేటాయించిన విధులు, బాధ్యతల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని, అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రతి సచివాలయ ఉద్యోగి వారికి కేటాయించిన విధులు, బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలన్నారు. కొంతమంది ఉద్యోగులు ఉదయం రావడం, వెళ్లిపోవడం.. సాయంత్రం రావడం వెళ్లడం జరుగుతుందని అటువంటి వారు తమ తీరు మార్చుకోవాలన్నారు. లేనిఎడల అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తీవ్రస్థాయిలో ఉంటాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. సర్వేల విషయంలో నిర్లక్ష్యం చూపే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## అంతర్జాతీయ స్థాయి ఐకాన్ పోటీలో గీతాంజలి విద్యార్థి ప్రతిభ



**కోవూరు, మే 21 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థి బి. గోవర్ధన్ ఈ నెల మూడవవారంలో కర్ణాటక రాష్ట్రం మంగుళూరు ఎనిపోయాడీమ్ యూనివర్సిటీలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి ఐకాన్ యూత్ పోటీలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు బుధవారం కళాశాలలో గోవర్ధన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతపూర్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్శిటీలో కేవలం రెండు స్థానాలు ఉంటే గోవర్ధన్ ఒక స్థానానికి ఎంపికై ఎన్ఎస్ఎస్ విభాగానికి ప్రాతినిధ్యం వహించి జట్టు లీడర్‌గా ఎంపికై అంతర్జాతీయ స్థాయి పోస్టర్ ప్రజెంటేషన్‌లో ప్రథమ బహుమతి గెలుచుకున్నారన్నారు. ఈ కారణంగా తమ కళాశాల పేరు ప్రతిష్టతలు మరింత ఇనుమడింపజేశారని ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్‌కుమార్ తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి వై. మురళీకృష్ణ, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి పద్మశావ్య, తదితరులు ఉన్నారు.

## నేడు వీరాంజనేయునికి మహాభిషేకం

### వెండి డాలర్ల పంపిణీ



**కోవూరు, మే 21 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో గురువారం హనుమజ్జయంతి పర్వదినం సందర్భంగా స్వామివారికి 11 రకాల పండ్ల రసాలతో మహాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. హనుమజ్జయంతి కార్యక్రమం పురస్కరించుకుని దివంగత పెద్ది ప్రభావతి జ్ఞాపకార్థం వారి కుమారుడు మారుతీ నాగార్జున, సత్యవతి దంపతులు మూడు సంవత్సరాల లోపు పిల్లలకు వెండి డాలర్లను అందజేస్తారని, దీనిని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గురువారం సాయంత్రం ఒంటె వాహనంపై స్వామివారి గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## 12 గంటల పాటు సాగిన హనుమాన్ చాలీసా పారాయణం





**కోవూరు, మే 21 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవ స్థానంలో హనుమత్ జయంతి ఉత్సవాల్లో భాగంగా హను మాన్ చాలీసా భక్త బృందం గత 40 రోజులుగా హను మాన్ చాలీసా పారాయణాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహి స్తున్నారు. ఈ మేరకు బు ధవారం ఉదయం 6 గంటలకే ప్రారంభమైన ఈ హనుమాన్ చాలీసా పారాయణం నిరా టంకంగా 12 గంటల పాటు విరామం లేకుండా భక్త బృం దం కొనసాగించారు. అనం తరం భక్తుల సహకారంతో ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కూడా ఘనంగా నిర్వహించారు.

**చామంతి పూల పూజా దృశ్యం** వైభవంగా చామంతి పూలతో పూజలు స్థానిక దేవాలయ ప్రాంగణంలో భక్తుల సహకారంతో చామంతి పూలతో అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పందుల బెడద నుంచి మమ్మల్ని కాపాడండి

### కచ్చేరిమిట్ట వాసుల గగ్గోలు



**కావలి, మే21 ప్రభాతవార్త** పందుల బెడద నుంచి కాపాడాలంటూ కచ్చేరిమిట్ట వేంకటేశ్వర స్వామి దేవస్థానం వీధిలో నివాసితులు గగ్గోలు పెడుతున్నారు. పందులు ఇళ్లల్లోకి వచ్చేస్తున్నాయని, పిల్లలను కరుస్తున్నాయని, బయటకు వెళ్లిన పిల్లలు ఇంట్లోకి రావాలంటే భయపడుతున్నారని ఆ వీధివాసులు భయకంపితులవుతున్నారు. ఇంటిబయటే తిష్టవేస్తున్న ఈ పందుల నుంచి ఇంట్లోకి ఎలా వెళ్లాలంటూ వారు ప్రశ్నిస్తున్నారు. పందుల మందలు కావలి పట్టణానికి పెద్ద శాపమంటూ వారు విమర్శిస్తున్నారు. ఎంతమంది మున్సిపల్ కమీషనర్లు మారినా పందుల బెడద నుంచి పరిష్కారం చూపలేకపోతున్నారని వారు వాపోతున్నారు. పందులను నియంత్రించే విషయంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఘోరంగా వైఫల్యం చెందారని కచ్చేరిమిట్టవాసులు దుయ్యబట్టారు.

## కోవూరు వైపు పంచాయతీ రాజ్ కమిషనర్ చూపు

### - ఇప్పటికే ఇద్దరు కార్యదర్శుల సస్పెండ్- మరో ఇద్దరిపై వేటుకు రంగం సిద్ధం


కోవూరు పంచాయతీ (ఫైల్‌ఫోటో)

**కోవూరు, మే 21 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో మొత్తం 10 గ్రామ పంచాయతీలు ఉండగా.. ఇప్పటికే నిధులు స్వాహా చేసిన కేసులో ఇద్దరు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ ఈ మేరకు పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పంచాయతీలో కార్యదర్శిగా పనిచేస్తే ఏ మాత్రం దిగమింగచ్చో ప్రస్తుతం సస్పండ్ అయిన కార్యదర్శులు నిరూపించారు. వాస్తవంగా పంచాయతీ నిధులు ఖర్చు చేయడంలో సంబంధిత పంచాయతీ కార్యదర్శులు నిర్దేశించిన ప్రమాణాలు పాటించకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. కనీసం సంవత్సరానికి ఒకసారి ఆడిటింగ్ చేసే ఆడిట్ అధికారులు కూడా ఈ పంచాయతీ కార్యదర్శులు ఇచ్చే నోట్ల కట్లకు ఆశలు పడి ఆడిట్‌ను మమ అనిపిస్తున్నారు. తద్వారా కోట్లాది రూపాయల నిధులు స్వాహా చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. కనీసం డీఎల్‌పీవో, డీపీవో స్థాయి అధికారులు కూడా పంచాయతీలో జరుగుతున్న నిధులపై దృష్టి పెట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులను పంచాయతీ కార్యదర్శులు కొంతమంది తమ సొంత ఖాతాకు మళ్లించుకుని అక్కడి నుంచి తమ కార్యకలాపాలను సాగిస్తున్నట్లు ఇటీవల జిల్లా అధికారుల తనిఖీల్లో వెల్లడైంది. దీంతో రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ వీఆర్ కృష్ణతేజ చూపే ఇప్పటికే కోవూరు మండలంపై పడినట్లు సమాచారం.. ఇప్పటికే ఇరువురు పంచాయతీ కార్యదర్శులు సస్పెండ్ కాగా మరో ఇరువురిపై వేటుకు రంగం సిద్ధం చేసినట్లు విశ్వసనీయ సమాచారం దీంతో జిల్లా వ్యాప్తంగా ఈ విధంగా నిధులు స్వాహా చేసే పంచాయతీ కార్యదర్శుల్లో అలజడి బయలు దేరింది. దీంతో ఇప్పటి నుంచే అటువంటి వారు లెక్కలు సరిచేసుకోవడంతో నిమగ్నమైనట్లు సమాచారం.

## ఉన్నం చిన్న కొండయ్యకు నివాళులర్పించిన ఎమ్మెల్యే



**దగదర్తి, మే21, ప్రభాతవార్త** మండల కేంద్రమైన దగదర్తి గ్రామంలో నాయకులు కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి విచ్చేసి ఇటీవల స్వర్గస్తులైనటువంటి మాజీ తలమంచి మేజర్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ డైరక్టర్ ఉన్నం చిన్న కొండయ్య పెద్ద కర్మ క్రియలకు హాజరై వారి కుమారులైనటువంటి ఉన్నం మధుసూదన్ నాయుడుకి, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, పార్టీ నాయకులు రాజ్ కుమార్ చౌదరి, జలదంకి శ్రీహరి నాయుడు, పులి సీనయ్య, వడ్డె శ్రీకాంత్‌నాయుడు, వింజం కొండపనాయుడు, కంచర్ల వెంకటేశ్వర్లుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## మైపాడు గ్రామ పంచాయతీలో రికార్డుల్లో ఎటువంటి అవకతవకలు లేవు : డీఎల్‌పీఓ డాక్టర్ పి.రమణయ్య



**ఇందుకూరుపేట, మే21, ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలంలోని మైపాడు గ్రామ పంచాయతీలో నిధులు దుర్వినియోగం అయ్యాయనే ఆరోపణ రావడంతో డీఎల్‌పీఓ డాక్టర్ పుట్టా రమణయ్య బుధవారం విచారణ నిర్వహించారు. ఈ విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మైపాడు పంచాయతీలో ఎటువంటి నిధులు దుర్వినియోగం కాలేదని సదరు ఆరోపణ అర్జీదారుడు సమక్షంలో అన్ని రికార్డులు పరిశీలించామని తెలిపారు. పరిశీలించిన మీదట అర్జీదారుడు కూడా సమ్మతించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సంగం వెంకయ్య మాట్లాడుతూ తనపై ఎటువంటి ఆరోపణలు వచ్చినా తక్షణమే తగిన నగదు పంచాయతీకి కట్టి తన సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తామని తెలిపారు. మైపాడు గ్రామం అంటే ఒక విశిష్టత సంప్రదాయం గ్రామమని ఆ గ్రామంలో కొంతమంది వ్యక్తులు తప్పుడు ఆరోపణలు చేస్తూ గ్రామ పరువును బజారుకీడుస్తున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పాల్గొన్నారు.


## బాల్యవివాహాన్ని అడ్డుకున్న ఐసిడిఎస్ సూపర్‌వైజర్



**జలదంకి, మే21, ప్రభాతవార్తః** వివాహవయస్సు రాకుండ పెం డ్లికి సిద్ధపడిన ఒకుటుంబాన్ని విం జమూరు ఐసిడిఎస్ పరిదిలోని జలదంకి సూపర్‌వైజర్ హైమావతి బుదవారం అడ్డుకున్నా రు. పై అదికారుల సూచనల మేరకు ఆమె జలదంకికి విచ్చేశారు. బాలిక తల్లిదండ్రులతో మాట్లా డా రు. వివరాలు అడిగితెలు సుకున్నారు. బాలిక ఆదార్‌కార్డు ప్ర కారం పెండ్లీడు 18ఏండ్లు నిండలేదు కాబట్టి వివాహం చట్టప్రకారం నేరమని కౌన్సిలింగ్ ఇచ్చారు. తల్లి, దండ్రులు వారి సెంటిమెంట్ తదితరాలను సూపర్‌వైజర్‌కి తెలియజేసే ప్రయత్నం చేశారు. అయినప్పటికి సూపర్‌వైజర్ ససేమిర అంటు ఎట్టిపరిస్థితులలోవివాహం జరపడానికిలేదని కరాఖండిగ చెప్పారు. దీంతో బాలిక తల్లిదండ్రులు వారిబంధువర్గ కేవలం రెండు నెలలు ఆగితే సరిపోతుందని కావున వాయిదావేస్తామని తెలియజేశారు. ఆమేరకు వారి స్టేట్‌మెంట్ వ్రాతపూర్వకంగ తీసుకొని సూపర్‌వైజర్, పోలీసులు వెనుది రిగారు. దీంతో కదసుఖాంతమైంది.

## గ్రేడ్-1 కమిషనర్ గా నుడా ఏవో ఈశ్వర్ రాజు

### - ఘనంగా సన్మానించిన నుడా ఛైర్మన్ కోటంరెడ్డి



**నెల్లూరు కార్పొరేషన్, మే 21 ప్రభాతవార్త:** నుడాలో పనిచేసే ఉద్యోగులు అందరూ తన కుటుంబ సభ్యులేనని ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉంటే పదోన్నతులు వాటి అంతట అవే వస్తాయని ఆయన అన్నారు. నుడాలో ఎ ఓ గా పని చేస్తున్న ఈశ్వర్ రాజుకి గ్రూప్-1 కమిషనర్ గా పదోన్నతి రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా నుడా కార్యాలయంలో రాజునూ బుధవారం ఘనంగా సత్కరించారు. విధి నిర్వహణలో నిబద్ధత నిజాయితీగా మెలిగే వాళ్లే ఉన్నత స్థానాలకు చేరుతారని అందుకు ఈశ్వర్ రాజే నిదర్శనం అన్నారు. అనంతరం నుడా సెక్రటరీ పెంచల రెడ్డి మాట్లాడుతూ.. అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేస్తూ. గ్రేడ్-1 మునిసిపల్ కమిషనర్‌గా పదోన్నతి పొందిన రాజు అందరికీ ఆదర్శం అన్నారు. ఆయన సేవలు నుడాకి చాలా అవసరం అన్నారు. ఛైర్మన్ కోటంరెడ్డి ఆధ్వర్యంలో రాజు గారి సన్మానం చెయ్యడం సంతోషంగా ఉందన్నారు.. ఈ సన్మాన కార్యక్రమంలో అకౌం ట్స్ ఆఫీసర్ హేమలత, సురేష్, తహసిల్దార్ డేనిల్, ముత్యం నర్సిహులు, ఏపీఓ మురళి సాయి ప్రసాద్, డిఈ బాల మురళి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## డిఆర్ఓకు వినతి పత్రం అందించిన విఆర్వోలు



**నెల్లూరు కలెక్టరేట్, మే 21, ప్రభాతవార్త** బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి, ఉదయ భాస్కర్ రావును ప్రమోషన్ విషయం లో గ్రేడ్ I టు సీనియర్ అసిస్టెంట్ లిస్టు, గ్రేడ్ II టు గ్రేడ్ I సీనియార్టీ లి స్టును తయారు చేయమని అడగడం జరిగింది. కొన్ని మండలాలు నుంచి ఇంకా ఎస్సార్ కాపీలు ఇంకా అందలేదని తెలిపినారు కావున మిగిలిన వారు కూడా ఎస్ఆర్ కాపీలు కలెక్టరేట్ నందు త్వరగా ఇవ్వవలసిందిగా ఆదేశించినారు. వీఆర్వోలకు రేషనలైజేషన్ పైన సందేహాలను తెలపడం మరి నీటి జాబితాను తొందరగా తయారుచేసి నీటి పన్ను వసూలు చేయాలని తెలిపినారు. కార్యక్రమంలో విఆర్వోలు జిల్లా అధ్యక్షులు అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి దారా రమణయ్య, రవి శేఖర్, కృష్ణారావు, పెంచలరావు జనార్ధన్, శరవన్, ముని బాబు, జగదీష్, సుధాకర్ విష్ణు, అశోక్, అనీల్, విఆర్వోలు పాల్గొన్నారు.

## కమ్మేస్తున్న కాల్షియం కార్బైడ్ విషం..

### - ప్రభుత్వ నిషేదాజ్ఞతలు అమలుకాని వైనం



**ఉలవపాడు, మే 21, ప్రభాతవార్త** మామిడి పండుచూడు.. మేలిమై ఉండు.. రుచి చూడగా చప్పగా ఉండు.. మంచి రంగులతో నిగనిగలాడుతున్న మామిడిని ఇష్టపడనివారెవరు..? ఎంత ఖరీదైనా కొని తీసుకెళ్తున్నారు. తినేటప్పుడుగానీ దాని అసలు రంగు బయటపడటం లేదు. రసాలు గాని, బంగినపల్లి కాని, ఏ మాత్రం రుచి పచీ లేకుండా ఉంటున్నాయి. సహజసిద్ధమైన రుచిని పూర్తిగా కోల్పోతున్నాయి. కారణం రసాయనాలతో మగ్గబెట్టడమే.. నియోజకవర్గం వ్యాప్తంగా నిషేదిత కాల్షియం కార్బైడ్‌తో మగ్గబెట్టిన పండ్లనే వ్యాపారులు విక్రయిస్తున్నారు. ఈ పద్ధతిని ఏనాడో నిషేధించిన అడ్డుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారు. పక్వా నికి రాని కాయలను సైతం కోసేసి కాల్షియం కార్బైడ్‌తో మగ్గబెడుతున్నారు. దీని వాడితే ఒకటి రెండు రోజుల్లోనే కాయలకు రంగు వస్తుంది. పైకి ఆకర్షణీయంగా కనిపిస్తాయి. ఇవి తింట వాంతులు, విరేచనాలు, ఊపిరితిత్తుల సమస్యలతో పాటు క్యాన్సర్ వంటి ప్రమా దకర జబ్బులు వచ్చే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. ఎర్రరక్తంలో కణాలు విచ్ఛిన్నమైన రక్తంలో ఆక్సిజన్ శాతం తగ్గుతుందన్నారు. తప్పదనుకుంటే 12గంటల సేపు నీటిలో నానబెట్టి తింటే మంచిదని చెబుతున్నారు. కానీ కార్బైడ్‌తో మామిడిని మగ్గబెడుతున్నట్లు దుకాణదారులు చెప్తున్నారు. ఫుడ్ఇన్‌స్పెక్టర్లు అసలు పట్టించుకోవడం లేదన్న విమర్శలు సైతం ఉన్నాయి.



## గుండె మడగలలో ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయండి



**వింజమూరు, మే 21, ప్రభాతవార్త** వింజమూరు మండలం గుండె మడగల గ్రామంలో ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎఫ్‌సీఐ మాజీ డైరక్టర్ అంకినపల్లి ఓబుల్‌రెడ్డి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను కలిసి విన్నవించారు. గుండె మడగల గ్రామానికి పరిసరాలలో 15 గ్రామాలు 30 వేల జనాభా ఆరు వైద్య ఆరోగ్య సబ్ సెంటర్లు ఉన్నాయన్నారు. తదితర పంచాయతీలు వీరందరికి కేంద్ర బంధువుగా ఈ గ్రామం ఉందన్నారు. ఇక్కడ పీహెచ్‌సీ ఏర్పాటు చేసినట్లయితే అన్ని ప్రాంతాల ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని ఆయన మంత్రికి సూచించారు. ప్రస్తుతం ఆయా ప్రాంతాల నుండి అనారోగ్యమైతే ఆత్మకూరు లేదా వింజమూరుకు రావాల్సి ఉందని ఆ విధంగా రావడం కష్టతరంగా ఉంటుందన్నారు. అన్ని విధాలుగా ఈ గ్రామాన్ని పరిశీలించి ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేయవలసిందిగా ఆయన మంత్రిని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఓబుల్‌రెడ్డి తెలిపారు.

## విగ్రహ ప్రతిష్ఠ ప్రత్యేక పూజలు



**వింజమూరు, మే 21, ప్రభాతవార్త** విం జమూరులోని హనుమాన్ నగర్ నందలి భట్టువారి పాలెం రోడ్డు దగ్గర శ్రీ పంచ ముఖ ఆంజనేయస్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ప్రత్యేక పూజా కార్యక్రమం జరిపించారు. ఉదయం 7గంటలకు ప్రాత:కాల పూజ జపం పారాయణం ఆవాహిత దేవతా హోమములు గణపతి రుద్ర నవగ్రహ చండీ సుదర్శన మూలమంత్ర హోమ ములు గణపతి రుద్ర నవగ్రహ చండీ సుదర్శన మూలమంత్ర హోమములు జరిపించారు. తదుపరి స్వామి వారి గ్రామోత్సవం జరిపించారు. సాయంత్రం 5గంటల నుండి రాత్రి 8గంటల వరకు మహాస న్నపనము ధాన్యాధివాసము పుష్పశయాధివాసములు ఆదివాసము హోమములు జరిపించారు. చివరిగా మంగళహారతిని అందజేశారు. స్వస్తి వాచకం పలికారు. మధ్యాహ్నం రాత్రికి అన్నదానం జరిపించారు. బ్రహ్మశ్రీ ఐలావఝ్ఝల శివకుమార్ శాస్త్రి నాగరాజు శర్మ కే. భవాని స్వామి రామ్మోహన్‌రావుల పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలను జరిపించారు. కార్యక్రమ నిర్వాహకులు గానుగపెంట శ్రీహరిరెడ్డి రత్నకుమారి ఆధ్వ ర్యంలో కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరై పూజా కార్యక్ర మంలో పాల్గొన్నారు. అగ్రగామిగా ఉండటానికి చేసిన కృషి ఫలితమేనన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ఉన్నారు.

## జిల్లా మహానాడు ఏర్పాట్లపై కావలి ఎమ్మెల్యే



**కావలి, మే21 ప్రభాతవార్త** నెల్లూరు పార్లమెంట్ మహానాడు కార్యక్రమాన్ని నెల్లూరు విపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహిస్తున్న ఏర్పాట్లపై కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు. బుధవారం నెల్లూరులో పలువురు నేతలతో ఆయన సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల 23వ తేదీ జిల్లా మహానాడు జరుగుతుందని తెలిపారు. నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర దేవాదాయశాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, నుడాఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ముఖ్యనేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, తదితరులు పాల్గొని జిల్లా మహానాడు ఏర్పాట్లపై సుధీర్ఘంగా చర్చించారు. కన్వెన్షన్ సెంటర్‌ను పరిశీలించారు. ఏర్పాటు చేయాల్సిన వసతులపై సమీక్షించారు. సదుపాయాలపై పటిష్ఠ చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు ఎమ్మెల్యే దగుమాటి తెలిపారు. అంతేకాకుండా జిల్లా మహానాడులో చర్చించాల్సిన అంశాలపై కూడా చర్చించినట్లు తెలిపారు. కావలి ఎమ్మెల్యే వెంట టిడిపి కావలి నియోజకవర్గ లీగల్‌సెల్ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## పుస్తక పఠనం అలవర్చుకోవాలి



**ఉలవపాడు, మే21, ప్రభాతవార్త** వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా బుధవారం విద్యార్థులతో ముందుగా పుస్తక పఠనం చేపించి అనంతరం వారిలో దాగిఉన్న ప్రతిభను వెలికితీసే క్రమంలో వారికి తెలుగులో నచ్చిన జాతీయ నాయకుల గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గ్రంధపాలకుడు డి. కోటేశ్వరరావు మాట్లాడుతూ పుస్తక పఠనం అలవర్చుకోవాలన్నారు. ప్రతి రోజు పిల్లలను గ్రంధాలయానికి పంపిస్తున్న వారి తల్లిదండ్రులకు గ్రంధపాలకుడు కృతజ్ఞతలు తెలిపారు. చివరిగా అడగకుండానే పిల్లలకు దాత శ్రీ బాపనపల్లి చెంచయ్య వారి ధర్మపత్ని కామాక్షమ్మ స్నాక్స్ పంచిపెట్టారు.